క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో తిరుమంజన సేవ



తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై ధైర్యలక్ష్మి, రాజ్యలక్ష్మి అమ్మవార్లకు మంగళవారం తిరుమంజన సేవను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీయర్ ట్రస్ట్ మేనేజర్ పురాణం వెంకటాచార్యులు మాట్లాడుతూ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి మంగళా శాసనములతో త్రిదండి అహోబిల రామానుజ జీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రథమ వార్షికోత్సవాలలో భాగంగా నాల్గవ రోజు ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు ధైర్యలక్ష్మి, రాజ్యలక్ష్మి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు చేసి తిరుమంజన సేవ నిర్వహించామన్నారు. 10 గంటల నుంచి 12 గంటల వరకు 9 సన్నిధులలో కనకాంబరం పుష్పాలతో సహస్రనామార్చన, కుంకుమార్చన నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదపాఠశాల విద్యార్థులు, విజయకీలాద్రి అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ సేవలపై శిక్షణ



తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలపై శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక కేంద్రం వైద్యులు డాక్టర్ కేవీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందిస్తున్న సేవల గురించి జిల్లా ఆరోగ్యశ్రీ టీమ్ లీడర్ ఎస్. బాలస్వామి ఆరోగ్యమిత్ర సిబ్బందికి, ఏఎన్ఎంలకు అవగాహన కల్పించారని అన్నారు. అనంతరం ఆరోగ్యశ్రీ శిక్షణ మ్యాన్యువల్ బుక్‌లెట్‌ని ఆవిష్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ మానస, ఆరోగ్యశ్రీ టీమ్ లీడర్ ఎస్.బాలస్వామి, కె.సూర్యనారాయణ, సీహెచ్‌ఓ సీహెచ్ గురుకుమార్, డీపీఎంఓ రామచంద్రరావు, హెల్త్ సూపర్‌వైజర్ షేక్ నాగుల్‌మీరా, శ్రీలక్ష్మి, కె.శ్రీనివాసరావు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఎమ్మెల్యే ఆర్థికసాయం


తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండలంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఇరువురికి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) మంగళవారం ఆర్థికసాయం ప్రకటించారు. దుగ్గిరాలలోని ఎస్సీ కాలనీకి చెందిన కొండపల్లి ఏలియా పక్షవాతంతో బాధపడుతూ కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్నాడన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్కే ఆ కుటుంబానికి రూ.10వేలు, ఇదే కాలనీకి చెందిన బూసి కృష్ణమ్మ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆయన ఆమెకు మరో రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారని ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జెడ్పీటీసీ మేకతోటి అరుణలు తెలిపారు. ఎమ్మెల్యే తరపున బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ బాజి, వైఎస్సార్‌సీపీ నాయకులు కంభంపాటి క్రాంతికుమార్, గ్రామ ఉప సర్పంచ్ గాలం ఫణీంద్ర, పంచాయితీ బోర్డు మెంబర్ కనపర్తి సలోమి, బి. వెకంటేశ్వర నాయక్, కాబోతు కర్నూ్యరావు తదితరులు పాల్గొన్నారు.

తోపుడు బండి అందజేత



మంగళగిరి: నగరంలోని రాజీవ్ గృహకల్పకు చెందిన షేక్ అహ్మదున్నీసా అనే మహిళా చిరు వ్యాపారికి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) తోపుడు బండిని అందజేశారు. మంగళవారం రాజీవ్ గృహకల్ప ఆవరణలో నిర్మిస్తున్న చేనేత మగ్గం షెడ్ల నిర్మాణ పనులను పరిశీలించేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే ఆర్కేను అహ్మదున్నీసా తాను ఇంటింటికీ తిరిగి చీరలు విక్రయించేందుకు తోపుడు బండి కావాలని కోరింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆర్కే గంట వ్యవధిలోనే పార్టీ నాయకుల చేతుల మీదుగా ఆమెకు తోపుడు బండి అందజేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, పట్టణ మహిళా కార్యదర్శి సంకె సునీత, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టరు స్వాధీనం



తాడికొండ: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టరును ఎస్ఈబీ అధికారులు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు తుళ్లూరు సీఐ ఆనందరావు ఒక ప్రకటనలో తెలిపారు. మల్కాపురం గ్రామ పరిధిలోని శ్రీ లక్ష్మీ మౌర్య దాబా అండ్ రెస్టారెంట్ ఎదురుగా ట్రాక్టరును ఆపి తనిఖీలు నిర్వహించగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు గమనించిన ఎస్ఈబీ అధికారులు కేసు నమోదు చేసి ట్రాక్టరును ఠాణాలో అప్పగించినట్లు సీఐ తెలిపారు.

మహిళల ఆర్థికాభివృద్ధే సీఎం జగన్ లక్ష్యం

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా
- డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కుల పంపిణీ



ఆసరా చెక్కును అందజేస్తున్న జెడ్పీచైర్మన్ హెనీ క్రిస్టీనా, సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్, పరిశీలకుడు బ్రహ్మానందరెడ్డి

ఫిరంగిపురం: రాష్ట్రంలో ప్రతి మహిళ ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషిచేస్తున్నట్లు జెడ్పీచైర్మన్ కత్తెర హెనీ క్రిస్టీనా అన్నారు. మండలంలోని రేపూడి వ్యవసాయ మార్కెట్ యార్డులో డాక్టర్ వైఎస్సార్ ఆసరా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా హెనీ క్రిస్టీనా మాట్లాడుతూ ప్రతి మహిళకు పెద్దపీట వేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సున్నావడ్డీ రుణాలు, అమ్మ ఒడి, చేయూత, ఆసరా వంటి ఎన్నో పథకాలతో ప్రతి మహిళ తమకాళ్లపై తాము నిలిచేలా కృషిచేస్తున్నారన్నారు. తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలు, బాధలు తెలుసుకుని వాటిని ముఖ్యమంత్రిగా అయిన తరువాత వారి కష్టాలు తీర్చుతున్నారని చెప్పారు. మహిళలు అభివృద్ధి చెందాలన్నా, గ్రామం అభివృద్ధి చెందాలన్నా సంక్షేమ పథకాలతోనే అది సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం, విద్య, వైద్యం, పిల్లల భవిష్యత్ గురించి ఆలోచించి వారికి ఏమి కావాలో వాటిని నేరుగా వారికి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని చెప్పారు. ఇతర రాష్ట్రాలు గర్వించేలా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి దిశలో నడిపిస్తున్నారన్నారు. నేడు ఆసరా ద్వారా అనేక లక్షలమంది మహిళలు స్వయంసహాయకంగా అభివృద్ధి చెందుతున్నారని చెప్పారు. ప్రతిపక్షనాయకులు, ఎల్లో మీడియా చెప్పే మాయమాటలు వినవద్దన్నారు. దేశ చరిత్రంలో ఒక్క బటన్ నొక్కడం ద్వారా రెండు లక్షల కోట్లరూపాయలు వివిధ పథకాలరూపంలో ప్రజల ఖాతాల్లో నేరుగా జమవడం ప్రథమమన్నారు. అనంతరం 1114స్వయం సహాయక సంఘాలకు సంబంధించి రూ.8,04,08,870ల చెక్కును అందజేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బి.బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, ఎంపీపీ షేక్ షహేలా నర్గీస్, వైస్ ఎంపీపీలు మార్పుల విజయలక్ష్మి, గుమ్మడి చంద్రం, మార్పుల శివరామిరెడ్డి, చిట్టా అంజిరెడ్డి, చిట్టా అంజనీదేవి, పి.జేమ్స్ ఇన్నయ్య, ఎం.సుధాకరరెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి, అప్పిరెడ్డి, డి.మెల్కియా, డి.నరేంద్రకుమార్, టి.కృష్ణ, అప్పిరెడ్డి, ఇఙ్రాయిల్, కె.శ్రీనివాసరెడ్డి, బి.అంజిరెడ్డి, జాకీర్, ఖాజావలి, కె.ఆనంద్, మస్తాన్‌వలి, ఏపీఎం సుజాత, తహసీల్దార్ పద్మనాభుడు, ఎంపీడీఓ డి.అనూరాధ, హేమలతాదేవి, మండలనాయకులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

నేడు మహాత్ముల విగ్రహాల ఆవిష్కరణ



నవులూరులో విగ్రహాలు ఏర్పాటు చేయనున్న స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే



ఆవిష్కరించనున్న మహాత్ముల విగ్రహాలు

నగరంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆర్కే

మంగళగిరి: నగర పరిధిలోని నవులూరు మక్కెవారిపేట గాంధీ చౌక్‌లో ఏర్పాటు చేసిన జాతీయ నాయకుల విగ్రహాలను బుధవారం ఆవిష్కరించనున్నట్లు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) తెలిపారు. మంగళవారం నగర పరిధిలోని పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. నవులూరు ముఖద్వారం వద్ద మక్కెవారిపేటలోని గాంధీ చౌక్‌లో బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్, బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మ గాంధీ, మదర్ థెరిస్సా విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బుధవారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఈ విగ్రహాలను ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. నూతనంగా నిర్మించిన తారు రోడ్డుకి ఆర్చిని ఏర్పాటు చేసి బాబూ జగ్జీవన్ రామ్ రోడ్డుగా నామకరణం చేస్తామన్నారు. దానశీలి కారుమంచి వెంకటసుబ్బయ్య ఇంటికి వెళ్లే రోడ్డుకు ఆర్చి నిర్మించి కారుమంచి వెంకటసుబ్బయ్య రోడ్డుగా నిర్మాణం చేస్తామన్నారు. ఎంఎస్ఎస్ కాలనీలో పర్యటించి స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు, రోడ్లు, డ్రైనేజీలను సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అనంతరం ఆత్మకూరు గుంటూరు చానల్ వద్దగల తాగునీటి పథకం ఆవరణలో నిర్మాణం జరుగుతున్న పనులు పరిశీలించి పాఠశాలలకు వేసవి సెలవులు రానున్న నేపథ్యంలో ఈనెల 20వ తేదీ నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అనంతరం కోర్టు ఆవరణలో నిర్మించనున్న అదనపు కోర్టు స్థలాన్ని, భవనాలను పరిశీలించి వెంటనే పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు. రాజీవ్ గృహ కల్ప వద్ద రూ.2 కోట్లతో నిర్మాణం పూర్తి కావస్తున్న మగ్గం షెడ్ల పనులను పరిశీలించి, షెడ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని కోరారు. నగరంలో వేంచేసి వున్న లక్ష్మీనృసింహస్వామి పెద కోనేరు(కళ్యాణ పుష్కరణి) పనులను పరిశీలించి పనులు మరింత వేగవంతం చేయాలన్నారు. నగర పాలక సంస్థ అధికారులు జిల్లా చేనేత జౌళి శాఖ ఏడీఏ వనజ, డీఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్, వైఎస్సార్ సీపీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు పచ్చల శ్యాంబాబు, ఈపూరి ఆదామ్, ఆకురాతి రాజేష్, ఎండీ ఫిరోజ్, దొడ్డక కృష్ణ పాల్గొన్నారు.

నేడు తాడికొండలో ఆసరా చెక్కుల పంపిణీ

తాడికొండ: నేడు తాడికొండ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ ఆసరా మూడో విడత పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యుడు, రీజనల్ కో–ఆర్డినేటర్ ఆళ్ల ఆయోధ్య రామిరెడ్డి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు బత్తుల బ్రహ్మానంద రెడ్డి తదితరులు పాల్గొననున్నారన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

మంగళగిరి: బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ కె.అనూష తెలిపారు. నగరంలోని రత్నాల చెరువులో మంగళవారం గుడ్‌షెఫర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ, హ్యూమన్ రైట్స్ ప్రాజెక్ట్ ఇన్‌చార్జి సిస్టర్ లత ఆధ్వర్యంలో పేరెంట్ ఎడ్యుకేషన్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ సిస్టమ్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా కె.అనూష మాట్లాడుతూ బాలలకు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, భాగస్వామ్య హక్కు, అభివృద్ధి చెందే హక్కులు ఉన్నాయన్నారు. బాలల హక్కులకు భంగం కలిగించకుండా చూడాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వం బాలల హక్కుల రక్షణకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. బాలల రక్షణకు భంగం కలిగితే వెంటనే 1098కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. మంగళగిరి మండల ఫెసిలిటేటర్ నేలటూరి నాగమణి, మోటివేషన్ టీచర్ సౌజన్య పాల్గొన్నారు.

రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య

మంగళగిరి: నగరంలోని రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. రైల్వే సీఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు...మంగళగిరి రైల్వే స్టేషన్ సమీపంలో ఓ వ్యక్తి పట్టాలపై తలపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని మంగళవారం స్థానికులు గమనించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. స్పందించిన రైల్వే పోలీస్ సిబ్బంది చేరుకుని ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి మృతదేహాన్ని గుంటూరు రైల్వే ఆసుపత్రికి తరలించారు. సుమారు 30–35 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తు తెలియని యువకుడు ఒంటిపై గులాబీ రంగు చొక్కా, సిమెంటు కలరు ఫ్యాంట్ ధరించి ఉన్నాడని, ఆచూకీ తెలిసిన వారు రైల్వే పోలీసులకు సమాచారాన్ని అందించాలని కోరారు.

రూ.1.20 లక్షలతో బోరు, మోటారు ఏర్పాటు



తాగునీటికోసం కేఎల్‌రావు కాలనీ వద్ద బకింగ్ హామ్ కెనాల్ వద్ద ఏర్పాటు చేస్తున్న బోరు



6వ వార్డులో కొండపైప్రాంతంలో ఏర్పాటు చేసిన పైపులైన్లు

తాడేపల్లిరూరల్: మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి సూచనల మేరకు పలు ప్రాంతాల్లో కొత్త బోర్లను ఏర్పాటు చేస్తున్నారు. తాడేపల్లి పట్టణ పరిధిలో రూ.1.20 లక్షలు కేటాయించి కేఎల్‌రావు కాలనీలో కొత్త బోరు ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం ఏఈ ప్రవీణ్ ఈ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేఎల్ రావు కాలనీలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాసదారులకు సురక్షితమైన మంచినీటిని అందించేందుకు కొత్తగా బోరు ఏర్పాటు చేస్తున్నామని, ఈ బోరులో సబ్ మెర్సిబుల్ మోటారు ఏర్పాటు చేసి 800 నివాసాలకు మంచినీటిని అందించనున్నట్లు తెలిపారు. రెండు మూడురోజుల్లో ఈ పనులు పూర్తిచేసి కేఎల్ రావు కాలనీ వాసులకు తాగునీటిని అందించనున్నామన్నారు.

పైపులైన్ క్లీనింగ్..

తాడేపల్లి పట్టణ పరిధిలోని పద్మశాలీ బజారులో మంగళవారం తాడేపల్లి వాటర్‌వర్క్స్ సిబ్బంది పైప్‌లైన్ క్లీనింగ్ కార్యక్రమం చేపట్టారు. పద్మశాలీ బజారులో ఈ మధ్యకాలంలో పాతపైపులైన్లు మరమ్మతులు నిర్వహించి కొన్నిచోట్ల కొత్తపైపులైన్లు ఏర్పాటు చేశారు. పైపులైన్‌లో మట్టి పేరుకుపోవడంతో ముందస్తుగా ఆ పైపుల్లోకి బ్లీచింగ్ పంపించి అనంతరం క్లీనింగ్ కార్యక్రమం చేపట్టారు. సుమారు మూడు గంటల పాటు పైపుల్లోకి నీటిని పంపించి, చివరి ప్రాంతంలో ఉన్న డమ్మీని తొలగించి శుభ్రపరిచారు.

బోరు పంపునకు మరమ్మతులు..

ఎంటీఎంసీ పరిధిలోని పెనుమాక వందేమాతరం పాఠశాలలో ఉన్న తాగునీటి బోరుపంపు మరమ్మతులకు గురైనట్లు పాఠశాల సిబ్బంది మంగళవారం ఎమ్మెల్యే ఆర్కేకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. స్పందించిన ఆయన కార్పొరేషన్ ఇంజినీరింగ్ సిబ్బందితో మాట్లాడి వెంటనే మరమ్మతులు చేయించారు. పాఠశాలలో గత కొన్ని రోజుల కిందట మరమ్మతుకు గురైంది. 10వ తరగతి పరీక్షలు జరుగుతుండడంతో ప్రత్యామ్నాయంగా తాగునీటి కోసం ఈ బోరు మరమ్మతులు చేసినట్లు విద్యాకమిటీ చైర్మన్ ఎస్కే సుభాని తెలిపారు.

శరవేగంగా పైపులైన్ల పనులు..

మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తాడేపల్లి పట్టణ పరిధిలో మంగళవారం మరో కొత్త తాగునీటి పైపులైను పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆర్కే ఇటీవల తాడేపల్లి పట్టణ పరిధిలోని 6వ వార్డులో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ బుర్రముక్కు వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వేముల లక్ష్మి రోజాతో కలసి విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో డ్రైనేజీ సమస్య, రోడ్డు సమస్య, తాగునీటి సమస్యలపై ప్రజల నుంచి నేరుగా తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్కే వెంటనే చేయవలసిన పనులపై శాఖాపరమైన అనుమతులు పొందాలని సూచించారు. మొదటగా రూ.10 లక్షల వ్యయంతో తాగునీటిపైపు లేని చోట కొత్త పైపులైన్లు ఏర్పాటు చేయడం, కొండ ప్రాంతాల్లో నీటిని అందించేందుకు మోటార్ల ఏర్పాటు పనులను చేపట్టినట్లు ఏఈ ప్రవీణ్ తెలిపారు. రూ.10 లక్షల వ్యయంతో సుమారు 800 మీటర్ల పొడవైన ఈ పైపులైను నిర్మాణం చేపట్టామని, ఈపైపులైను వల్ల కొండప్రాంతంలో నివసించే వారికి సురక్షితమైన మంచినీటిని అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

నేడు తాడికొండలో ఉచిత వైద్య శిబిరం

తాడికొండ: నేడు తాడికొండలోని తెలుగు బాప్టిస్టు చర్చి ఆవరణలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకుడు జ్యోతుల మురళీ కృష్ణ తెలిపారు. బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేయనున్న ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, గుండె సంబంధిత వ్యాధులు, ఊపిరి తిత్తులు, మెదడు, వెన్ను నరాలు, స్త్రీ సంబంధ మొదలైన వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేయనున్నామన్నారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

'హలో గిరిజన' ధర్నాను జయప్రదం చేయండి

తాడేపల్లిరూరల్: గిరిజన జాబితాలో ఇతర కులాలను చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఢిల్లీలో జరుగనున్న హలో గిరిజన – చలో గిరిజన ధర్నాను జయప్రదం చేయాలని ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు అన్నారు. మంగళవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని తాడేపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు అక్కులప్ప నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు చంద్రప్పలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత వెనుకబడ్డ గిరిజన జాబితాలో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన బోయ, వాల్మీకి, బెంతో, ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడానికి వ్యతిరేకిస్తూ మే నెలలో ఢిల్లీ కేంద్రంగా జంతర్ మంతర్ వద్ద టీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నామని అన్నారు. టీఎస్ఎఫ్ కార్యదర్శి విష్ణునాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీంద్రనాయక్, సలహాదారులు విజయనాయక్, వివిధ జిల్లాల టీఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్ నాయక్, రమేష్ నాయక్, జాన్ వెస్లీ, భగవాన్, రఘునాథ్ నాయక్, నరసింహ దొర, మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిమ్స్‌కు తీరనున్న నీటి సమస్య



ఎయిమ్స్ ఆవరణలో జరుగుతున్న తాగునీటి సంపు నిర్మాణం

మంగళగిరి: ఎయిమ్స్‌కు నీటి సమస్య శాశ్వతంగా పరిష్కరించేందుకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గత ఏడాది రూ.8 కోట్లతో పనులు చేపట్టింది. ప్రజారోగ్య ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎయిమ్స్‌కు అవసరమైన మూడు నుంచి నాలుగు ఎంఎల్‌డీల సామర్థ్యంతో ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులు, సంపుల నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయి. గుంటూరు చానల్ నుంచి ఆత్మకూరు చెరువుకు నీరు మళ్లించి అక్కడి నుంచి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎయిమ్స్ ఆసుపత్రికి నీరు అందించేందుకు పైపులైన్ నిర్మాణ పనులు పూర్తి కావొస్తున్నాయి. ఎయిమ్స్ ఆవరణలో ఆయా బ్లాకులకు దగ్గరగా తాగునీటి సంపులు, ట్యాంకులు నిర్మిస్తున్నారు. ఆరు సంపులు, ట్యాంకులలో ఇప్పటికే సగభాగం పూర్తి కాగా మిగిలిన పనులు మరి కొద్దిరోజుల్లో పూర్తి కానున్నాయి. దీంతో ఎయిమ్స్‌కు నీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం కానుంది. ప్రస్తుతం ఆసుపత్రి అవసరాలకు మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ నుంచి ట్యాంకర్ల ద్వారా ఆరు లక్షల లీటర్ల నీరు, తాడేపల్లిలోని పవర్ బోర్ల ద్వారా మరో 2లక్షల లీటర్ల నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రతి రోజూ ఎయిమ్స్ అవసరాలకు 8 లక్షల నుంచి 10 లక్షల లీటర్ల నీరు అవసరం అవుతుంది. ఎయిమ్స్‌లో అన్ని విభాగాల్లో వైద్య సౌకర్యాలు అందుతుండటంతో రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 2500 – 3వేల మంది రోగులు వైద్య సేవలను అందుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన శాశ్వత తాగునీటి పథకం త్వరితగతిన పూర్తి చేసి నీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, త్వరలోనే ఎయిమ్స్‌కు శాశ్వత నీటి సమస్య తీరనుందని ప్రజారోగ్యశాఖ అధికారులు తెలిపారు.

వీధి వ్యాపారులకు జంబో గొడుగులు



వీధి వ్యాపారికి జంబో గొడుగు అందజేస్తున్న వడ్లమాని రవి

మంగళగిరి: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మంగళగిరి వారి ఆధ్వర్యంలో స్థానిక నిడమర్రు రోడ్డు అరవింద స్కూల్ గ్రౌండ్‌లో వీధి వ్యాపారులకు జంబో గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ గుంటూరు ప్రెసిడెంట్ వడ్లమాని రవి ముఖ్య అతిథిగా పాల్గొని జంబో గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంస్థ ద్వారా కొంత మంది కలిస్తే ఎంతో మందికి ఉపాధి కల్పించవచ్చుననే ఉద్దేశంతో పలువురు వీధి వ్యాపారులకు జంబో గొడుగులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గుంటూరు వైస్ ప్రెసిడెంట్ రామచంద్ర రాజు, పీడీజీ అన్నే రత్న ప్రభాకర్, మంగళగిరి సబ్ బ్రాంచి ఛైర్మన్ ఇసునూరి అనిల్ చక్రవర్తి, సెక్రటరీ షేక్ సలార్, ఈసీ సభ్యులు గాజుల శ్రీనివాసరావు, రూఫస్, సంధానీ, సభ్యులు అందే మురళి, రేవంత్, రావూరి రమేష్, వడ్లమూడి శ్రీనివాసరావు, నూతలపాటి వెంకటేశ్వరరావు, కొతరపు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మసీదుల్లో డిజిటల్ గడియారాలు



మసీదులో ఆధునిక డిజిటల్ గడియారం

తెనాలి: పట్టణ మసీదుల్లో అతి పెద్ద ఆధునిక డిజిటల్ గడియారాలు అందుబాటులోకి వచ్చాయి. ఇవి నమాజీల కోసమే ప్రత్యేకంగా రూపొందించినవి. ముంబయి వంటి మహానగరాల్లో లభ్యమయ్యే గడియారాలను దాతలు కొనుగోలు చేసి మసీదులకు బహూకరిస్తున్నారు. పట్టణంలో దాదాపు 21 మసీదులు ఉన్నాయి. వీటిలో గాంధీనగర్ జెండా చెట్టు వీధిలోని మస్జిద్‌–ఏ–ఆయేషా సిద్ధిఖా, నందులపేటలోని శతాధిక సంవత్సరాల చరిత్ర కలిగిన మస్జిద్‌–ఏ–జామియా, ఇస్లాంపేటలోని మర్కజ్ మసీదు, వహాబ్‌చౌక్‌లో గల మక్కా మసీదు, చినపాడులోని ఉమరే ఫారుఖహా మసీదు, గంగానమ్మపేటలోని మామూర్ మసీదుల్లో ఇలాంటి ప్రత్యేకమైన డిజిటల్ గడియారాలు కనిపిస్తున్నాయి. ముస్లింలు ప్రతిరోజూ ఐదు పూటలా నమాజ్ చదువుతారు. నమాజ్‌కు ముందు అజాన్ ఇవ్వాల్సిన సమయం, నమాజ్ చదవాల్సిన సమయాల్లో డిజిటల్ గడియారం బీప్ శబ్దంతో గుర్తుచేస్తుంటుంది. కొందరు అర్ధరాత్రి తహజుత్ నమాజ్ చదువుతారు. ఆ సమయం కూడా ఇందులో ఉంటుంది. రమజాన్ నెలలో ఉదయం సహర్, సాయంత్రం ఇఫ్తార్ వేళలు ఇందులో చూడొచ్చు. సాధారణంగా మన క్యాలెండర్ తోపాటు ఇస్లాం ప్రపంచం అనుసరించే హిజ్రీ అరబ్బిక్ క్యాలెండరు కూడా ఇందులో ఉండటం మరో ప్రత్యేకత. సూర్యోదయం, సూర్యాస్తమయాల సమయాలతోపాటు గది ఉష్ణోగ్రతను ఎప్పటికప్పుడు చూపిస్తుంది. స్మార్ట్‌ఫోన్‌లోని యాప్‌తో వీటిలో సమయాలు మార్చుకోవచ్చు. ఒకవేళ విద్యుత్‌కు అంతరాయం కలిగి, గడియారం ఆగిపోయినా, కరెంటు రాగానే కంటిన్యూ అవుతుంటుంది. ఇన్ని సౌకర్యాలతో కూడిన అతి పెద్ద డిజిటల్ గడియారాలు తమకు ఎంతగానో ఉపకరిస్తున్నాయని నమాజీలు సంతోషపడుతున్నారు.

స్కూల్ వాచ్‌మెన్ ఆత్మహత్య



ఉరికి వేలాడుతున్న శాంతకుమార్ మృతదేహం

తెనాలిరూరల్: కుటుంబ కలహాల నేపథ్యంలో స్కూల్ వాచ్‌మెన్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తెనాలిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని చంద్రబాబు కాలనీలో నివసించే బత్తుల శాంతకుమార్(36) గతంలో ఆటో డ్రైవర్‌గా పని చేసేవాడు. ప్రస్తుతం ఓ పాఠశాలలో నైట్ వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విభేదాల వల్ల అతని భార్య లక్ష్మీతిరుపతమ్మ తన కుమారుడు, కుమార్తెను తీసుకుని పుట్టింటికి వెళ్లింది. తిరిగి రమ్మన్నా రాకపోతుండడంతో మనస్థాపం చెందిన శాంతకుమార్ తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండటంతో స్థానికులు త్రీ టౌన్ పోలీసులకు మంగళవారం ఉదయం సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి చూడగా శాంతకుమార్ ఉరి వేసుకుని మృతి చెంది ఉన్నాడు. ఇదిలా ఉంటే ప్రభుత్వ పాఠశాలలో వాచ్‌మెన్‌గా శాంత కుమార్ చేస్తున్న ఉద్యోగాన్ని తనకు ఇప్పించాలని భార్య ఒత్తిడి చేస్తోందని మృతుడి తల్లి ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే భార్య పుట్టింటికి వెళ్లిపోయినట్లు విమర్శించారు. స్థానికుల ఫిర్యాదుతో త్రీ టౌన్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు. ఆదివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జగ్జీవన్‌రామ్ జయంత్యుత్సవాన్ని జయప్రదం చేయాలి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

తెనాలిరూరల్: బాబూ జగ్జీవన్‌రామ్(బీజేఆర్) జయంత్యుత్సవాన్ని జయప్రదం చేద్దామని బీజేఆర్ జయంతి కమిటీ సభ్యులు కోరారు. కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని గౌతమ్ గ్రాండ్ హోటల్‌లో మంగళవారం విలేకరులతో వారు మాట్లాడారు. డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా బుధవారం నిర్వహించనున్న కార్యక్రమ వివరాలను తెలియజేశారు. జయంతి వేడుకల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. సుద్దపల్లి నాగరాజు, కొమ్ము రాయల్, అత్తోట శరత్, మేకల సురేష్, ఇందుపల్లి రాజారామ్ తదితరులు మాట్లాడుతూ ఈనెల 5న బుధవారం జగ్జీవన్‌రామ్ జయంతిని తెనాలిలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఐతానగర్ లింగారావు సెంటర్లో బహిరంగ సభ జరుగుతుందని వెల్లడించారు. ముందుగా సాయంత్రం 4 గంటలకు వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి భారీ ర్యాలీ ప్రారంభమవుతుందని, ముఖ్య కూడళ్ల మీదుగా ఐతానగర్ చేరుకుని అక్కడ బహిరంగ సభలో దళిత మేధావులు ప్రసంగిస్తారని చెప్పారు. విలేకరుల సమావేశంలో తెనాలి రాంకీ, అత్తోట చంటి, అత్తోట(వెన్నెల) శ్యామ్, మట్లపూడి రాజేశ్వరరావు, నలుకుర్తి రమేష్, యడ్లపల్లి అనిల్, గొరికపూడి రవి, కమల్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.